సంపుటి :02 సంచిక :249 పేజీలు :04
వెల ₹5
అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
గురువారం 11, డిసెంబర్ 2025

# ప్రభాకర్‌రావుకు ఎదురుదెబ్బ



సిట్ ఎదుట లొంగిపోవాలని సుప్రీం కోర్టు ఆదేశం

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఎస్ఐబీ ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఊహించని షాక్ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం కీలక ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ధర్మాసనం ప్రభాకర్‌రావును ఆదేశించింది. తద్వారా సిట్‌కు కస్టోడియల్ దర్యాప్తునకు అనుమతిచ్చింది; అయితే, ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని జరగకుండా చూడాలని కూడా కోర్టు స్పష్టం చేసింది. – అక్షరదర్బార్, హైదరాబాద్





| జిల్లాల వారీగా పోలింగ్ శాతం నమోదు | |
|---|---|
| వరంగల్ | - 86.83 |
| హనుమకొండ | - 81.39 |
| జనగామ | - 78.57 |
| ములుగు | - 73.57 |
| మహబూబాబాద్ | - 86.99 |
| భూపాలపల్లి | - 82.26 |

# పోలింగ్ ప్రశాంతం

## ముగిసిన తొలి విడత పంచాయతీ ఓటింగ్

**జిల్లాల వారీగా పోలైన ఓట్లు**

| జిల్లా | మొత్తం ఓటర్లు | పురుషులు | మహిళలు | ఇతరులు | పోలైన ఓట్లు |
|---|---|---|---|---|---|
| వరంగల్ | 1,10,487 | 54,519 | 55,967 | 01 | 89,716 |
| జనగామ | 1,66,497 | 82,187 | 84,308 | 02 | 1,30,823 |
| ములుగు | 60,361 | 29,205 | 31,148 | 08 | 44,407 |
| మహబూబాబాద్ | 1,77,218 | 84,927 | 87,282 | 09 | 1,49,812 |
| భూపాలపల్లి | 1,07,690 | 52,624 | 55,064 | 02 | 88,588 |

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గురువారం మొదటి విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. వరంగల్, హనుమకొండ, జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఓటర్లు తమ హక్కును వినియోగించుకోవడంలో అద్భుతమైన చైతన్యాన్ని చాటారు. గ్రామ భవిష్యత్తును నిర్ణయించేందుకు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మారుమూల గ్రామాల్లో సైతం పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల క్యూలు కనిపించాయి. –అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

03

- ఓటు హక్కు వినియోగంలో చైతన్యాన్ని చాటిన ఓటర్లు
- భారీగా పోలింగ్ నమోదు

# అధికార కాంగ్రెస్ దే హవా

- ఎక్కువ స్థానాల్లో `హస్తం`దే పైచేయి
- మేజర్ పంచాయతీల్లోనూ సత్తా చాటుతోంది
- రెండోస్థానంలో గులాబీ పార్టీ
- ఇంకా కొన్నిస్థానాల్లో కొనసాగుతున్న కౌంటింగ్

03



# మంత్రి సురేఖపై నాన్ బెయిలబుల్ వారెంట్

- మాజీ మంత్రి కేటీఆర్ పిటిషన్‌పై కోర్టు ఆదేశాలు
- నాపై తప్పడు ప్రచారం.... మంత్రి సురేఖ

03



# రామప్ప డిఫెన్స్ కళాశాల విద్యార్థి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు ఎంపిక



హనుమకొండ ములుగు రోడ్డులో గల రామప్ప డిఫెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి చేసిన భూపాలపల్లికి చెందిన పెద్దల అరుణ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కి ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ఐలీ కర్ణాకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

- అక్షరదర్బార్, హనుమకొండ

03

# అధికార కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం ఆయన దుగ్గొండి మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముద్దునూరు, మైసంపల్లి, దుగ్గొండి, మద్రిపల్లి, తిమ్మంపేట, రేకంపల్లి, గిర్నిబావి సహా దాదాపు 16 గ్రామాలలో స్థానిక సంస్థల అభ్యర్థులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఇందిరామ్మ రాజ్యంలో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, గ్రామాలు అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. సర్పంచులుగా అధికార పార్టీ నాయకులు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో స్థానిక సంస్థల అభ్యర్థులు,



మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# నడికూడలో బీఆర్ఎస్ బోణీ..

## 274 ఓట్ల మెజార్టీతో మహేందర్ రెడ్డి విజయం

అక్షర దర్బార్, నడికూడ: పంచాయతీ ఎన్నికల మొదటి విడతలో నడికూడ మండలంలో బీఆర్ఎస్ పార్టీ బోణీ కొట్టింది. కమలాపూర్ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పెండ్యాల మహేందర్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించారు. మహేందర్ రెడ్డి తన సమీప ప్రత్యర్థులు బీజేపీ అభ్యర్థి వంగ మల్లికార్జున్, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి అరుకల అంజిరెడ్డిపై 274 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వార్డు సభ్యులుగా బీఆర్ఎస్ బలపరిచిన ఐదుగురు అభ్యర్థులు, కాంగ్రెస్ బలపరిచిన నలుగురు, బీజేపీ నుండి ఒక అభ్యర్థి గెలిచారు. బీఆర్ఎస్ విజయం సాధించడంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.





# స్థానిక ఎన్నికల్లో గెలిపించండి

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**అక్షర దర్బార్, దుగ్గొండి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం ఆయన దుగ్గొండి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుడ్డేలు గులపల్లి, ముద్దనూరు, మైసంపల్లి, దుగ్గొండి, తిమ్మంపేట సహా శివాజీనగర్ గ్రామాల్లో పర్యటించిన పెద్ది, తమ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. ఎమ్మెల్యేగా తాను సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డబుల్ రోడ్లు మంజూరు చేయించానని తెలిపారు. గతంలో పంట నష్టానికి ఎకరాకు $10,000$ చొప్పున పరిహారం ఇప్పించిన ఘనత తమ పార్టీదే అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ... గత రెండేళ్లుగా గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని, రైతులకు యూరియా కొరత తీవ్రంగా ఉందని ఆరోపించారు. యూరియా అందక పంట దిగుబడి తగ్గి, రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంతో కృషి చేసి బీఆర్ఎస్ సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే



రాజేశ్వరరావు, జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, యువజన నాయకులు మరియు బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

## బీఆర్ఎస్ అభ్యర్థి నాగేల్లి జ్యోతి

నల్లబెల్లి, డిసెంబర్ 11: నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఏసీ మహిళా రిజర్వ్ కావడంతో, సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నాగేల్లి జ్యోతి (డా. ప్రకాష్) పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో తాను పోటీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, మరియు సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యతలు అని పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన ప్రతీ పనిని సాధించేందుకు కృషి చేస్తానని, నిరంతర ప్రజాసేవ చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదం మరియు సహకారమే తమ విజయాన్ని నిర్ణయిస్తుందని ఆమె అన్నారు.



# సేవకుడికే పట్టంకట్టనున్న మల్లంపల్లి ఓటర్లు

అక్షర దర్బార్, ములుగు: ఈసారి మల్లంపల్లి ఓటర్లు తమ నిజమైన సేవకుడికే పట్టంకట్టనున్నారని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శ్రీధర సంతోష్ అన్నారు. గత పది సంవత్సరాలుగా నిత్యం ప్రజల్లో ఉంటూ, రాజకీయాలకు అతీతంగా అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మరియు ముఖ్యంగా మల్లంపల్లి మండలం సాధనలో దివంగత కుసుమ జగదీష్‌తో కలిసి క్రియాశీలక పాత్ర పోషించానని గుర్తుచేశారు. జగదీష్ మరణానంతరం కూడా తన భుజాలపై వేసుకుని మండలాన్ని సాధించేందుకు తాను నిర్విరామంగా కృషి చేశానని పేర్కొన్నారు. తాను విద్యావంతుడినని, యువత అండదండలు తనకున్నాయని, ఈసారి వారి మద్దతుతో విజయం సాధిస్తానని శ్రీధర సంతోష్ విశ్వాసం వ్యక్తం చేశారు. కుసుమ జగదీష్‌కి నిజమైన నివాళిగా ఈసారి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సర్వేలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.





# మల్లంపల్లి వంతెన మరమ్మత్తు

## నేడు, రేపు ట్రాఫిక్ మళ్లింపు

అక్షర దర్బార్, ములుగు: జాతీయ రహదారి 163పై ఉన్న మల్లంపల్లి వంతెన మరమ్మత్తు పనుల దృష్ట్యా రెండు రోజుల పాటు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 12, డిసెంబర్ 13 ఉదయం 9.30 నుండి 11.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు ఈ మళ్లింపు అమల్లో ఉంటుంది. ట్రక్కులు, లారీలు, బస్సులు, వ్యాన్లతో సహా భారీ వాహనాలను గూడెంపాడు నుండి పరకాల, రేగొండ, గాంధీనగర్, జంగాలపల్లి మార్గాల ద్వారా మళ్లింపు చేస్తారు. వంతెన వద్ద ప్రీకాస్ట్ గ్రిడర్‌ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని, ఈ పనుల కోసం భారీ క్రేన్‌లు మరియు రవాణా వాహనాలను ఉపయోగిస్తున్నందున వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ మళ్లింపు సూచనలను పాటించాలని కలెక్టర్ కోరారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## రాయపర్తిలో

# బీజేపీ ఇంటింటి ప్రచారం

అక్షర దర్బార్, పరకాల: రాయపర్తి గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మార్త బిక్షపతి మరియు వార్డు సభ్యుల అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, 9వ, 10వ వార్డుల్లో ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి మద్దతు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న (సర్పంచ్ ఎన్నికల ఇన్‌ఛార్జ్), నడికూడ మండల ఉపాధ్యక్షులు మూల తిరుపతి రెడ్డి, మండల కార్యదర్శి అల్లం వజ్రం, సీనియర్ నాయకులు పర్నేం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ అభ్యర్థి మార్త బిక్షపతితో పాటు పలు వార్డు సభ్యుల అభ్యర్థులు కూడా ప్రచారంలో ఉండి ప్రజల మద్దతు కోరారు.



# మొగుళ్లపల్లి మండల సర్పంచులు వీరే!

**అత్యధికంకాంగ్రెస్‌వశం**

**రెండవస్థానంలోబీఆర్ఎస్**

**ఒకస్థానంలోబీజేపీవిజయం**

అక్షర దర్బార్ మొగుళ్లపల్లి : భూపాలపల్లి నియోజకవర్గంలోని తొలి విడుత గ్రామపంచాయతీ ఎన్నికలలో మొగుళ్ళపల్లి మండల పరిధిలోని 26 గ్రామ పంచాయతీలలో బద్దంపల్లి గుడిపాడు 2 ఏకగ్రీవం( కాంగ్రెస్) కాగా మిగిలిన గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా అత్యధిక మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా రెండవ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. ఒక స్థానంలో బీజేపీ గెలుపొందింది. తుది ఫలితాలు వెలువడే వరకు మొగుళ్ళపల్లి గ్రామ పంచాయతీకి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చాట్ల విజయ రవీందర్ ఆకినపల్లి గ్రామ సర్పంచిగా కట్టంగూరు జ్యోతి పిడిసిల్ల నైనకంటి మమత ప్రభాకర్ రెడ్డి (బీఆర్ఎస్), పోతుగల్లు ఎలిగేటి తిరుపతి (బీజేపీ), బంగ్లా పల్లి కట్టంగూరు రవీందర్ రెడ్డి (కాంగ్రెస్), ముట్లపల్లి నరహరి వెంకట్ రెడ్డి (బీఆర్ఎస్), చింతలపల్లి కుమ్మరి నరేష్ (కాంగ్రెస్), ఎల్లారెడ్డిపల్లి నల్ల అరుణ లింగారెడ్డి( కాంగ్రెస్), పెద్దకొమటిపల్లి సభ్యుడి ఇందిరా రామస్వామి (బీఆర్ఎస్), మేదరమెట్ల వైనాల ధనలక్ష్మి (కాంగ్రెస్), మెట్టుపల్లి మంద సుధాకర్ (కాంగ్రెస్), నర్సింగాపూర్ దూకిరే మల్లయ్య (కాంగ్రెస్), గుండ్లకర్తి లింగంపల్లి సంజీవరావు (బీఆర్ఎస్), కొరికి శాల అల్లే విజయ సాంబయ్య (కాంగ్రెస్), గణేష పల్లి లింగంపల్లి పద్మ తిరుపతి (కాంగ్రెస్), కాసులపాడు కురుమ ఐలయ్య (బీఆర్ఎస్), అంకుషాపురం కేతరాజు కవిత లింగమూర్తి (కాంగ్రెస్), ఇప్పలపల్లి శిరీష తిరుపతిరెడ్డి (కాంగ్రెస్), వేములపల్లి ఆ రెల్లి రమేష్ (బీఆర్ఎస్), పాత ఇస్పేట బోయిన గట్టయ్య (కాంగ్రెస్), రంగాపురం పర్లపల్లి ఇసిపెట ఫలితాలు రావాల్సి ఉంది.

# అధికార కాంగ్రెస్ దే హవా

- ఎక్కువ స్థానాల్లో `హస్తం`దే పైచేయి
- మేజర్ పంచాయతీల్లోనూ సత్తా చాటుతోంది
- రెండోస్థానంలో గులాబీ పార్టీ
- ఇంకా కొన్నిస్థానాల్లో కొనసాగుతున్న కౌంటింగ్

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి : తెలంగాణలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాలను బట్టి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు ఆధిక్యంలో దూసుకెళ్తున్నారు. ఎన్నికల్లో 3,834 సర్పంచి పదవులకు 12,960 మంది అభ్యర్థులు, 27,628 వార్డు సభ్యుల స్థానాలకు 65,455 మంది పోటీ పడ్డారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం.. ఏకగ్రీవంతో కలుపుకొని 800 మందికిపైగా కాంగ్రెస్ మద్దతుదారులు సర్పంచ్‌లుగా విజయం సాధించారు. బీఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు 300 మందికి పైగా, బీజేపీకి చెందిన 70 మందికి పైగా, ఇతరులు 170 మందికి పైగా సర్పంచ్ స్థానాల్లో గెలు



పొందారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ అధికార పార్టీదే పైచేయి అయింది. కడపటి వార్తలు అందే వరకు కాంగ్రెస్ పార్టీనే ఆధిక్యత చూపింది. సాధారణ పంచాయతీలతో పాటు మేజర్ పంచాయతీల్లోనూ కాంగ్రెస్ పార్టీ హవానే కొనసాగింది. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు చుక్కెదురైంది. తన స్వస్థలం సోమ్లా తండాలో తన వదిన కౌసల్య ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి, ఎమ్మెల్యే వదిన ఇస్లావత్ సుజాత 27 ఓట్లతో గెలుపొందారు. కౌసల్య విజ్ఞప్తితో అధికారులు అక్కడ రీకౌంటింగ్ చేపట్టారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఆరేపల్లి సర్పంచ్ గా ఇండిపెండెంట్ అభ్యర్థి పోతరబోయిన స్రవంతి నాలుగు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ములుగు మండలం శ్రీరాంపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బీసమైన రాజు 110 ఓట్లతో గెలుపొందారు. ములుగు మండలం బండ తిమ్మాపూర్ లో బీఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి బోయినీ శేఖర్ 356 ఓట్లతో గెలుపొందారు. అత్యధిక స్థానాల్లో ఇప్పటికీ కౌంటింగ్ కొనసాగుతూనే ఉంది.




అక్షర దర్బార్ Voice of the people


# పోలింగ్ ప్రశాంతం

- ముగిసిన తొలి విడత పంచాయతీ ఓటింగ్
- ఓటు హక్కు వినియోగంలో చైతన్యాన్ని చాటిన ఓటర్లు
- భారీగా పోలింగ్ నమోదు



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : ఉమ్మడి వరంగల్ జిల్లాలో గురువారం మొదటి విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. వరంగల్, హనుమకొండ, జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఓటర్లు తమ హక్కును వినియోగించుకోవడంలో అద్భుతమైన చైతన్యాన్ని చాటారు. గ్రామ భవిష్యత్తును నిర్ణయించేందుకు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మారుమూల గ్రామాల్లో సైతం పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల క్యూలు కనిపించాయి.

**వరంగల్ జిల్లాలో..**

వరంగల్ జిల్లా పరిధిలో మొత్తం 1,10,487 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 54,519 మంది కాగా, మహిళా ఓటర్లు 55,967 మంది ఉన్నారు. ఇతరులు ఒక్కరు మాత్రమే ఉన్నారు. ఓటర్లలో 95,939 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**జనగామ జిల్లాలో..**

జనగామ జిల్లాలో ఓటర్ల సంఖ్య 1,66,497 ఉండగా, వీరిలో 82,187 మంది పురుషులు, 84,308 మంది మహిళలు ఉన్నారు. ఇతరులు ఇద్దరు ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,30,823 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ములుగు జిల్లాలో..**



ములుగు జిల్లాలో ఓటర్లు పోలింగ్‌లో చురుగ్గా పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 60,361 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 29,205 మంది కాగా, మహిళలు 31,148 మంది ఉన్నారు. ఇతరులు ఎనిమిది మంది ఉన్నారు. ఓటర్లలో 44,407 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**మహబూబాబాద్ జిల్లాలో..**

మహబూబాబాద్ జిల్లాలో 1,77,218 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 84,927 మంది, మహిళలు 87,282 మంది ఉన్నారు. ఇతరులు తొమ్మిది మంది ఉన్నారు. 1,49,812 మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు.

**భూపాలపల్లి జిల్లాలో..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,07,690 ఓటర్లు ఉన్నారు. వీరిలో 52,624 మంది పురుషులు, 55,064 మంది మహిళలు ఉన్నారు. ఇతరులు ఇద్దరు ఓటర్లు ఉన్నారు. వీరిలో 88,588 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ



అక్షరదర్బార్, హనుమకొండ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గురువారం జరిగిన గ్రామ ప ంచాయ తీ మొదటి విడత ఎన్నికలకు సంబంధించి పలు గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ నమలికొండ, జఫర్ ఘడ్, ఇల్లందు, పర్వతగిరి, కల్లెడ, వడ్లకొండ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నులపై పోలీసు క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. సీపీ వెంట డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, ఏసీపీ వెంకటేష్, నర్సయ్య, నాగయ్యతో పాటు స్థానిక ఇన్ స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## కౌంటింగ్ పరిశీలించిన కలెక్టర్

అక్షరదర్బార్, వరంగల్: గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, దివిటిపల్లి గ్రామాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా, సక్రమంగా ముగిసిన తీరు గురించి అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఓటర్ల సౌకర్యాలు, పోలింగ్ బృందాల విధుల నిర్వహణ, భద్రతా చర్యలను సమీక్షించి సంబంధిత సిబ్బందిని అభినందించారు. తరువాత కలెక్టర్ కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించి, ఓట్ల లెక్కింపు ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఎటువంటి తప్పిదం లేకుండా అమలు చేయాలని, లెక్కింపులో ఏవైనా సందేహాలు తలెత్తకుండా అధిక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ తదితరులు ఉన్నారు.

# త్వరితగతిన పూర్తి చేయాలి

## మేడారం అభివృద్ధి పనులపై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

అక్షరదర్బార్, మేడారం: మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. గురువారం తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు లేబర్ ను ఉపయోగించుకొని 24 గంటలు షిఫ్ట్ ల వారిగా పనులు చేయాలని, నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ, ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రామప్ప డిఫెన్స్ కళాశాల విద్యార్థి

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు ఎంపిక



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ ములుగు రోడ్డులో గల రామప్ప డిఫెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి చేసిన భూపాలపల్లికి చెందిన పెద్దల అరుణ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కి ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ఐలీ కర్ణాకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో జరిగిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు సెలక్షన్స్ లో మొదటి దశలో ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇందులో ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్, రీజనింగ్‌లో బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయని, ఇంగ్లీష్ పేపర్ మినహా, ఈ పరీక్ష ద్విభాషా పద్ధతిలో (ఇంగ్లీష్, హిందీ) ఉంటుందని, తదుపరి దశకు వెళ్లడానికి అభ్యర్థులు కట్-ఆఫ్ మార్కులను సాధించాలని తెలిపారు. రెండో దశలో శారీరక సామర్థ్య పరీక్ష (పీఎఫ్టీ), అనుకూలత పరీక్ష, రాత పరీక్షలో షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులను రెండవ దశకు పిలుస్తారని, ఇందులో శారీరక సామర్థ్య పరీక్ష, శారీరక కొలతల పరీక్ష, పత్రాల ధృవీకరణ, అనుకూలత పరీక్షలు ఉంటాయని, ఈ పరీక్షలు అభ్యర్థి శారీరక ఓర్పు, సైనిక జీవితానికి అనుకూలత, పత్రాల ప్రామాణికతను అంచనా వేస్తాయని తెలిపారు. దశ 3లో వైద్య పరీక్ష, శారీరక, అనుకూలత పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వైమానిక దళ వైద్య బృందం ద్వారా సమగ్ర వైద్య పరీక్ష నిర్వహిస్తారని, వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నవారిని మాత్రమే తుది ఎంపిక కోసం పరిగణిస్తారని, ఈ సెలక్షన్ లోని అన్ని రౌండ్లను పూర్తి చేసుకున్న తర్వాత ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫర్ లెటర్ రావడం జరిగిందని, ఈ సందర్భంగా పెద్దాల అరుణ్ అభినందిస్తూ గతంలో జరిగిన ఆర్మీ సెలక్షన్స్ లో 12 మంది విద్యార్థులు ఎంపికైన విషయం గుర్తు చేస్తూ ఈ విజయం మిగతా విద్యార్థులకు ప్రేరణ కావాలని ఆకాంక్షించారు.

# మంత్రి సురేఖపై నాన్ బెయిలబుల్ వారెంట్

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం కేసు విషయంలో మంత్రి కొండా సురేఖకు గురువారం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితురాలైన కొండా సురేఖ ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా కోర్టుకు గైర్హాజరవడంతోపాటు మినహాయింపు పిటిషన్ కూడా దాఖలు చేయకపోవడాన్ని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. కోర్టు ప్రొసీడింగ్స్‌కు సహకరించకుండా నిరంతరం గైర్హాజరవుతున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ న్యాయమూర్తి ఆమెపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు, డ్రగ్స్ వ్యవహారం, నటి సమంత విడాకుల వివాదం వంటి సున్నిత అంశాలలో మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ తీవ్రమైన ఆరోపణలు చేశారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915